తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

14 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 69


పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలకు ఊరట




### రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలకు ఊరట
### ధిక్కరణ కేసును మూసేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,

యోగా గురు రామ్‌దేవ్ బాబా కు భారీ ఊరట లభించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలను రూపొందించారని పతంజలి ఆయుర్వేద్ ఎండీ ఆచార్య బాలకృష్ణ, యోగా గురు బాబా రామ్‌దేవ్‌లపై నమోదైన ధిక్కరణ కేసును సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ ప్రకటనలకు సంబంధించి రామ్ దేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని కోర్టుకు విన్నవించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. వారిపై ధిక్కరణ

-మిగతా 2 లో



## బాన్సువాడలోనూ
# ఉప ఎన్నిక తప్పదు

### పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
### నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్

తరంగాలు-హైదరాబాద్,

బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో

-మిగతా 2 లో

# అదానీ-సెబీ బంధం
# దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

### హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు
### సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన
### కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

తరంగాలు-న్యూఢిల్లీ,

అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ అండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు

-మిగతా 2 లో







## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్,

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల

-మిగతా 2 లో


## దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన
### వైద్యసేవల నిలిపివేతతో రోగులకు ఇబ్బందులు

న్యూఢిల్లీ,

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా లో ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనను నిరసిస్తూ వైద్యులు ఆందోళన బాట పట్టారు. ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఫోర్డా) ఆధ్వర్యంలో ప్రభుత్వ

-మిగతా 2 లో






## కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు

తరంగాలు-న్యూఢిల్లీ, ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయి ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉంటున్న ఈ నేతలిద్దరి కస్టడీని సెప్టెంబర్ 2వరకు పొడిగించింది. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ

-మిగతా 2 లో



## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్

-త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి

-కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని

-మిగతా 2 లో

## నీటిపారుదల శాఖను
# గాడిలో పెడుతున్నాం



- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు
- గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.

-మిగతా 2 లో




## హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

### ఆస్తుల రక్షణ కోసం 259మంది సిబ్బంది
### ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
### చెరువుల పరిరక్షణపై రంగంలోకి దిగిన రంగనాథ్
### కమిషనర్ పనితీరుపై దానం ఆగ్రహం
### తన పనికి అడ్డొస్తున్నాడని విమర్శలు

తరంగాలు -హైదరాబాద్,

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్ కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33

-మిగతా 2 లో

## బాన్సువాడలోనూ
# ఉప ఎన్నిక తప్పదు

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷-లళైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

# కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు

(మొదటి తరువాయి)

ముగియడంతో వీరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్

(మొదటి తరువాయి)

సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

# తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

(మొదటి తరువాయి)

వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

# దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

(మొదటి తరువాయి)




దవాఖానల రెసిడెంట్ డాక్టర్లు ఢిల్లీ, కోల్‌కతా, రాజస్థాన్, యూపీ సహా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కోరుతున్నారు.వైద్యుల సమ్మెతో దవాఖానల్లో పలు వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ఓపీ సేవలు, అత్యవసరం కాని సర్జరీలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్దీ ఆసుపత్రుల ముందు క్యూలో నిల్చున్నా ఫలితం లేకుండా పోయింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు వైద్యుల సమ్మెతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైద్యుల సమ్మెకు అర్థం ఉందని.. మరి మా పరిస్థితి ఏంటని వాపోతున్నారు.

# రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలకు ఊరట

(మొదటి తరువాయి)

కేసును మూసివేసింది. కొవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ హిమా కోహ్లీ, అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది. జనవరి 3, 2024న జరిగిన విచారణలో పతంజలిపై ధిక్కార చర్య తీసుకున్నందుకు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాపణలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. ఆ తర్వాత విచారణలో బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది. అనంతరం మే 14న తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం.. నేడు తీర్పు వెలువరించింది. కోర్టు ధిక్కరణ కేసును ముగిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా న్యాయస్థానం హెచ్చరించింది.

## అదానీ-సెబీ బంధం
# దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

(మొదటి తరువాయి)

22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమేయంపై ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ చైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.

# నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

(మొదటి తరువాయి)

2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷-టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమీషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని....కమీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్థాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్ధపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

# హైడ్రాకు అనవరమైన సిబ్బంది కేటాయింపు

(మొదటి తరువాయి)

మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా రంగనాథ్ ఉన్నారు. 2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ స్టేషన్ ద్వారానే ఎస్పోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్క్ స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్ ప్రొటెక్షన్‌తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించ నున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని ÷ర్ అయ్యారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. హైడ్రా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ గురుబ్రహ్మ నగర్‌లో పేదల గుడిసెలు కూల్చివేసే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పార్క్ స్థలం అని చెప్పి ఈవీడీఎం వాళ్లు పెద్ద ప్రహరీ గోడ కడుతున్నారని.. బస్తీ వాసులకు దారి లేకుండా ప్రహరీ గోడ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. గోడ కట్టొద్దన్నందుకే ఈవీడీఎం అధికారులు తనపై కేసు పెట్టారని దానం తెలిపారు. హైదరాబాద్‌ను హైడ్రా అధికారులకేమీ రాసివ్వలేదని.. ప్రజా సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనపై 190 కేసులు ఉన్నాయని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు.

## గాజులరామారం డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలో ఎండమూడి లేఅవుట్ కమిటీ హాల్లో 25 డివిజన్ గాజులరామారం అధ్యక్షులు సాయినాథ్ నేత అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ కార్పొరేటర్ రావుల శేషగిరి రావు,అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు 128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్, 127 డివిజన్ అధ్యక్షులు పరిష వేణు,132 డివిజన్ అధ్యక్షులు పులి బలరాం జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళి,సింగారం మల్లేష్, శ్రీనివాసరావు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, డివిజన్ పదాధికారులు మోర్చా అధ్యక్షులు మోర్చా నాయకులు డివిజన్ పదాధికారులు మోర్చా అధ్యక్షులు మోర్చా నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఏడబ్ల్యు యూనియన్ కు ఐయన్టియుసి యూనియన్ మద్దతు




**తరంగాలు బాలానగర్**
బాలానగర్ లోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో ఆగస్టు 30న జరగబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఏడబ్ల్యు) యూనియన్ కు ఐ. యన్.టి.యు.సి యూనియన్ మద్దతు ప్రకటించింది. సోమవారం రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐ.యన్.టి.యు.సి నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్ కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐ.యన్.టి.యు.సి నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గసభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుండి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దతు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్,ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్ఏడబ్ల్యు యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నామని హెఛ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐ.యన్.టి.యు.సి) ప్రధానకార్యదర్శి కర్క నాగరాజు తెలిపారు.

## భారీ జాతీయ జెండా ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**-బీసీ జేఏసీ సేవకుడు మారం శ్రీనివాస్జి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
స్వతంత్ర దినోత్సవం రోజున మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో ఆవిష్కరించనున్న 100 అడగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేయాలని బీసీ జెఏసి సేవకుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్, తెలంగాణ గాయని ధనావత్ అరుణ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ లు కోరారు. మంగళవారం జెండా ఆవిష్కరణ ప్రదేశంలో వారు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యావేత్తలు, సామాజికవేత్తలు, మేధావులు, విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, నాయకులు శాంతికి చిహ్నమైన తెల్ల చొక్కాలు ధరించి హాజరు కావాలని కోరారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల విద్యార్థులు, వివిధ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ నాయకులు సిరసనగండ్ల ఈశ్వరచారి, గుండా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి కిరణ్, కల్లూరి వసంతాచారి, భీమ్లా నాయక్, గడ్డం ఉపేందర్, షేక్ జాన్ పాషా,..

# నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం






**-డిజిటల్ మీడియా ఛానల్ లోగో ఆవిష్కరణ**
**-ముఖ్య అతిథి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**తరంగాలు కుత్బుల్లాపూర్**
సామాన్యులకు కార్పోరేట్ వైద్యసేవలు అందించడంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ జన్మదినం పురస్కరించుకొని సూరారం కాలనీలోని కళ్యాణ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సియంఆర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తో పాటు వైద్య సేవలు పొందిన వారికి ఉచిత మందులు అందజేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా టీవి డిజిటల్ చానల్ లోగోను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవలు అందాలని ఆకాంక్షించారు. జర్నలిజంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న గోగులపాటి కృష్ణమోహన్ నేతృత్వంలో స్థాపించిన నాటీవీ ద్వారా ప్రజలకు మెరుగైన సమాచారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ నాటివి కి శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మంకాల మాట్లాడుతూ నా టీవి సమాజానికి మెరుగైన సమాచారం అందిస్తూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నా ఫౌండేషన్,నా టీవీ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సాహిత్యస్య వికాసాయ, రక్షణాయ చ సంస్కృతేః సామాజిక హితార్థాయ, నా సంస్థా వర్తతే చిరంఃఃఃః అనే శ్లోకం ఆధారంగా సాహిత్య వికాసం సామాజిక శ్రేయస్సు, సాంస్కృతిక పరిరక్షణ ధ్యేయంగా నా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇక మీడియా రంగంలో తనకున్న పాతికేళ్ల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యకు పరిష్కారానికి వారధిగా ఉండాలనే సత్ సంకల్పంతో డిజిటల్ మీడియా వేదికగా నా టీవీని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇక వైద్య ఆరోగ్య శిబిరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి గల ప్రధాన కారణం దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సేవా కేంద్రాలుగా కూడా ప్రజల్లోకి వెళ్లాలనే సంకల్పంతో రామాలయంలో ఈ వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి, నందగోపాల్, వెంకటేష్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారుడు రమేష్ సర్వేపల్లి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సుబ్రమణ్య స్వామి హరి రాఘవేంద్ర శ్రీధరాచార్యులు సురేష్ శర్మ, హనుమంతరాయ శర్మతో పాటు సియంఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ సుమ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ్ ప్రభృతులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల


**-ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఆగస్టు 15 వ తేదీ మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రాండ్ నందు ఘనంగా నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్అర్ కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్.

## బిపిఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వర్కట్ పల్లి గ్రామంలో బిపిఎం పోస్టు ఖాళీగా ఉండడం వల్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు గత ఆరు నెలలుగా పని చేసిన వారి కూలీ డబ్బులు వారి చేతికి అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అదేవిధంగా అనేకమంది పెన్షన్దారులకు సకాలంలో పెన్షన్లు అందకపోవడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం అధికారులు బిపిఎం కాళీ పోస్టును భర్తీ చేసి ఉపాధి హామీ కూలీల పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేగురి నరసింహ, ఉపాధి హామీ కూలీలు గుర్రం అంజయ్య, మీసాల ఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య, బంగారు బొందయ్య, మీసాలపోశయ్య,కందుకూరిబుచ్చయ్య,ఐతరాజు నరసింహ,షేక్ కరీం మీసాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ బస్తీలు కాలనీల నుండి వచ్చిన ప్రజలు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రజల సమస్యల విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. జగద్గిరిగుట్ట పరిధి షిరిడి హిల్స్ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థాన కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్టా మహొూత్సవానికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఆహ్వానించారు.పలువురు శ్రీశైలం గౌడ్ కు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండ

**-సంగిశెట్టి క్రిస్టఫర్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నందున ఏ రాష్ట్ర సాధన కోసం కొట్లాడినమో. ఆ తెలంగాణ ఉద్యమకారుల. ఆశయాలను ఆశలను గుర్తిస్తామని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అభినందనలు తెలియజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకంగా ఉందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి ఉన్నదని క్రిస్టఫర్ అన్నారు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు అపారమైన నమ్మకం ఉన్నదని ప్రభుత్వం ఉద్యమకారులకు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాల పాటు తిరుగులేకుండా అధికారంచలాయిస్తుందన్నారు ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పూర్తిగా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు శీలం స్వామి,బత్తిని రవి, మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ గంధమల్ల బాలయ్య, నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మంటి రమేష్,గంధ మల్లమ్మ,ఐటిపాముల పుష్ప,కదిరేని స్వామి మంటి,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పనులు చేపడుతుంది

**-ఉప ముఖ్యమంత్రి బట్టి**
**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూస్తారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఖమ్మం నగరంలోని ఖిల్లాని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తామన్నారు. తెలంగాణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తామన్నారు. ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యే లను తీసుకొని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి నిర్ణయించడం అభినందనీయమని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటికే వారు మహబూబ్ నగర్ జిల్లాలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఖమ్మం జిల్లాలో ప్రారంభించారని వివరించారు. నెలకు ఒకసారి మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కుటుంబాలతో సహా బస చేయాలని మంత్రి నిర్ణయించడం మంచి విషయమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. కిన్నెరసాని నుంచి భద్రాచలం వరకు అడవులు ఎకో టూరిజానికి అనువుగా ఉన్నాయని తెలిపారు. నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం మొదలు జమలాపురం మీదుగా భద్రాచలంలోని సీతారాముల ఆలయం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖిల్లాకు రోప్ వే కావాలన్న డిమాండ్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉందని తెలిపారు. రోప్ వే నిర్మాణానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుమతులు ఇస్తూ వెంటనే సంతకాలు చేశారని, త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి, కొద్ది నెలల్లోనే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు నేలకొండపల్లి బౌద్ధ ఆరామాల వద్దకు జపాన్ లాంటి దేశాల నుంచి బుద్ధిష్టులను ఆహ్వానించాలన్నారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వచ్చి స్థానికంగా ఆదాయం పెరిగి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ కు కేంద్రమని, ఆ ఉద్యోగులు నెలకు ఒకసారి సెలవు దొరికితే ప్రశాంతంగా గడిపేందుకు అడవుల్లో ట్రెక్కింగ్, వాకింగ్ ట్రాక్, రిసార్ట్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వారానికి లేదా నెలకు ఒకసారి ఆటవిడుపు కోసం ఈ పర్యాటక ప్రాంతాలు ఉపయోగపడతాయన్నారు. ఆటవిడుపుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తే పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం ఖిల్లాకి 1000 సంవత్సరాల చరిత్ర ఉందని, మహా చారిత్రక కట్టడమని అన్నారు. ఆనాడు ఎలా నిర్మాణం చేశారు, ఎలా చేశారో చరిత్రను మననం చేసుకొని గుర్తుంచుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి భక్తరామదాసు, బౌద్ధస్తూపం లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేశానన్నారు. రోప్ వే వేస్తే తప్ప, ఖిల్లాలో విహారానికి అవకాశం లేదన్నారు. మంచి కన్సల్టెన్సీ ద్వారా దీనికి రూపకల్పన చేయాలన్నారు. ఖిల్లా అభివృద్ధి కి ప్రతిరూపమని తెలిపారు. భద్రాద్రి కి రైల్వే లైన్ కనెక్టివిటి వస్తున్నట్లు, నేషనల్ హైవే, విమాన సేవలు రావాలని అన్నారు. హైదరాబాద్ నుండి ఖమ్మం కు రాకుండా ఓఆర్ఆర్ ద్వారా నేరుగా భద్రాచలం వెళుటకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. గోదావరిలో పాపికొండలు తదితర విహార యాత్రలకు ప్యాకేజీలు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, యావత్ రాష్ట్రంలో టూరిజం కొత్తపుంతలు తొక్కనుందని తెలిపారు. అంతర్జాతీయ పర్యాటకులను రప్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. టూరిజం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి, రాష్ట్ర ఆదాయం పెరగడంతో పేద ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచంలో తక్కువ జనాభా, వనరులు లేకున్నా ఎన్నో దేశాలు టూరిజంలో పెరుగాంచాయన్నారు. మన రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నట్లు, టూరిజం కి పెద్దపీట వేసి, అభివృద్ధికి చర్యలు చేపడతామని అన్నారు. ఖిల్లాపై ఒక కి.మీ. మేర సుమారు 30 కోట్ల రూపాయలతో రోప్ వే నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. నిష్ణాతులు, సాంకేతిక నిపుణులు రప్పించి వీలయినంత త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో 2200 సంవత్సరాల పూర్వంవి, ఆసియా ఖండంలోనే అతిపెద్ద బౌద్ధస్తూపం, భక్త రామదాసు ధ్యానమందిరం, పాలేరు, వైరా రిజర్వాయర్లు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రారంభం చేసుకొని, పూర్తికాని వాటిని పూర్తి చేస్తామని, ప్రారంభించని వాటిని ప్రారంభిస్తామని అన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని, వివిధ మార్గాలుగా ప్రచారం కల్పించాలని అన్నారు. వసతులు, వనరుల కల్పన చేయాలని, ఉద్యోగ, విద్యార్థులతో ఒక వారం ఒక వారం కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఇకో టూరిజం, టెంపుల్ టూరిజం పెద్ద ఎత్తున చేపట్టి, జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టూరిజం అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్ రెడ్డి,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు,టూరిజం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ హరీష్

**-పాలేరు యువజన ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్**



**తరంగాలు/ పాలేరు ఆర్సి:-** రాజకీయాలలో మచ్చలేనీ మహానాయకుడు మా తుమ్మల నాగేశ్వరరావు గారు తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో తనకోసం తన స్వార్థం కోసం తన కుటుంబం కోసం ఏనాడు ఆలోచించని వ్యక్తి మా తుమ్మల,.అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శలు నీ రాజకీయ భేల తనానికి నిదర్శనం. తన రాజకీయ జీవితంలో నీలాంటి నాయకులని ఎంతోమందిని చూసి ఉంటారు మరెంతో మందిని నీకంటే గొప్ప నాయకులుగా తయారు చేసిన వ్యక్తి మా తుమ్మల గారు అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శ ఆకాశం మీద ఉమ్ము వేసిన చందంగా ఉంటుంది. విమర్శించే ముందు వెనకా ముందు చూసుకో హరీష్...నువ్వు,నీ మామ,నీ బామ్మర్ది కలిసి తెలంగాణా ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్ల రూపాయలు సంపాదించారు,ఇది జగమెరిగిన సత్యం,అందరికీ మీలాంటి అవినీతి చరిత్ర వుంటుందని అనుకోకండి... తాను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం,ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుబడిన నిత్య కృషీవలుడు తుమ్మల నాగేశ్వరరావు గారు.....ఏ మాత్రం క్యారెక్టర్ లేని నువ్వు ఆయన్ని విమర్శించే అంత వాడివా హరీష్ ఇంకోసారి తుమ్మల నాగేశ్వరరావు గారి మీద మాట తుల్లితే ప్రజలే నీకు తగిన బుద్ధి చెప్తారు. నువ్వెంటో, నీ చరిత్రేంటి అనేది తొందర్లోనే బయట పెడతాం హరీష్ ఖబడ్దార్ అని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి వైరా సభకు భారీగా తరలిరండి

**-కూసుమంచి మండల కాంగ్రెస్ యువజన నాయకులు జర్పుల సురేష్ నాయక్**



**తరంగాలు/పాలేరు ఆర్సి:-** ఈనెల 15 నా వైరాలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రజలు రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు నాయకులు భారీగా బహిరంగ సభకు తరలిరావాలని కుసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జర్పుల సురేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన

**-తలకొప్పుల సైదులు**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం మరియు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తలకొప్పుల సైదులు డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఎస్సీ కార్పొరేషన్ సంబంధించి లోన్లు అందించాలని నిరుపేద ఎస్సీలను ఆదుకోవాలని ,ఎస్సీ విద్యార్థులకు మరిన్ని గురుకుల సీట్లు అందుబాటులోకి తేవాలని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని మరియు వికలాంగుల కార్పొరేషన్ నుండి వికలాంగులకు సైకిల్ మోటార్స్ మరియు వారికి చేయూత అందించే విధంగా లోన్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వారు స్పందించి ఖచ్చితంగా మంజూరు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌస్ , ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నూకపంగా మోహన్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు దైద సురేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విజేత మంద కృష్ణ మాదిగ స్వాగత ర్యాలీ

**-నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో తరలిన ఎమ్మార్పియాస్ నాయకులు**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఎస్సీ వర్గీకరణ కొరకు జీవితం త్యాగం చేసి ముప్పై ఏండ్లుగా ఉద్యమించిన ఎమ్మార్పియాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ తీర్పు సుప్రీం కోర్టు వెలువరించిన తర్వాత ఢిల్లీ నుండి మొదటి సారి హైదరాబాద్ కూ విచ్చేసిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఆలేరు నియోజకవర్గం నుండి ఆత్మకూరు (ఎం)మండలం నుండి మంద కృష్ణ మాదిగ స్వాగత ర్యాలీకి భారీగా తరలి వెళ్లడం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా భాషీర్బాగ్ జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు లక్షలాది మందితో జరిగిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పియాస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సబ్బండ వర్గాల అందరి సహకారం తో ఉద్యమాన్ని విజయ తీరాలకు చేర్చాడాని ఈ విజయాన్ని మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నామని, తీర్పు ప్రజా స్వామ్య విలువలని బ్రతికించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, మండల కో ఆర్డినేటర్ మందుల లింగ స్వామి మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, పందుల భిక్షపతి మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు మందుల ఐలయ్య మాదిగ, గంధమల్ల వినోద్ మాదిగ, గోసంగి పరమేష్ మాదిగ, బొట్ల గణేష్ మాదిగ, వేముల సంజీవ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బల్ల దేవదాస్ మృతదేహానికి నివాళులు అర్పించిన బండ్రు శోభారాణి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల దేవదాస్ మృతి చెందగా వారి మృతదేహానికి నివాళులర్పించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి అనంతరం దేవదాస్ అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది.

## గురుకుల పాఠశాల సమస్యలపై దయాకర్ రెడ్డిని కలిసిన పేరెంట్స్ కమిటీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం నగరంలోని బొమ్మ కళాశాల లో నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాల సమస్యలపై పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల.వేణుగోపాల్ ఆద్వర్యంలో మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డిని క్యాంప్ ఆఫీస్ లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ..పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్ లో వుంటున్నారని,విద్యార్థులకు నీటి సౌలభ్యం సరిగా లేదని సెన్టెక్స్ 2000 లీటర్ల వాటర్ ట్యాంకు అవసరం అని,అలాగే మెయిన్ గేట్ లేక విద్యార్థులు బయటకు వెళ్తున్నారని,పైప్ లైన్ సరిగా లేక డ్రైనేజ్ ప్రాబ్లం వస్తుందని దయచేసి ఈ సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన దయాకర్ రెడ్డి తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని,వీటికి సంబంధించిన కోటేశన్,మేమరాండం ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ట్రెజరర్ మీసాల నాగేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి,సభ్యులు దార సురేష్ పాల్గొన్నారు.

# సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని సూచించిన కలెక్టర్






**తరంగాలు మేడ్చల్-మల్కాజ్గిరి** మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ. మంగళవారం నాడు జీనం వ్యాలిలోని కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్,భారత్ బయోటెక్, బయోలాజికల్ ఇ లిమిటెడ్ ను సందర్శించారు.వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణం పై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపకుండా సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని ఫార్మ సంస్థలకు సూచించినారు.ప్రామాణిక ఆపరేటింగ్ విధానంలో ఔషధాల తయారీలో క్రమబద్ధమైన పద్దతిలో పరిశోదనలు చేస్తూ వాటి యొక్క నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తూన్న తీరును పరిశీలించినారు.ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా ఔషధాలు తయారి చేయడం పై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఔషధాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు.ప్రపంచ నిర్దిష్ట ప్రమాణాల నిబంధనల అనుగుణంగా ఔషధాలు తాయారు చేయలన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణ విధానములో చేయుచున్న పరిశోధనలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఉత్పత్తియైన ఔషధాలను తరచుగా నాణ్యత పరమైన తనిఖీని (క్వాలిటీ కంట్రోల్ ) నిర్వహించాలన్నారు.ఔషధాల తయారీలో బాగంగా డ్రగ్స్ ను శుభ్రపరచడం, స్టెరిలైజేషన్ & నాన్ స్టెరిలైజేషన్, కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భముగా తెల్పినారు. ఔషధాలలో ఉత్పత్తి కోసం వివరణాత్మకమైన పరిశోధన మరియు అభివృద్ధి కై చర్యలు చేపట్టాలని ఔషధాల నిల్వ మరియు రవాణా కోసం అంతర్జాతీయ ప్రమాణాల చర్యలు తీసుకోవడంకై నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్యోగులకు తరచుగా శిక్షణ ఇవ్వాలి. ఔషధాల నిల్వల కోసం నాణ్యత పరమైన తగు భద్రతా చర్యలు, ఊహించని ప్రమాదాల సమయంలో ఉద్యోగుల పట్ల భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔషధాల ఉత్పత్తిని పెంచి సామాన్య ప్రజలకు వ్యయబారం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న అధికారులు ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ డిఐసి, కె. చంద్ర శేఖర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్, ఎం.వి.వెంకటశేఖర్, జి. సాయి కృష్ణ, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ లు, TSIIC అధికారులు: అనురాధ, జోనల్ మేనేజర్, డి వినయ్ కుమార్, ఐలా కమిషనర్ కంపెనీ ప్రతినిధులు.

# వైరా ప్రాజెక్ట్ మత్స్యకారులపై దాడి


**-దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపిన మత్స్యకారులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వైరా ప్రాజెక్టు మత్స్య కార్మిక సభ్యులపై కాంట్రాక్టర్ జిలాని గుండాలతో జరిపిన దాడిని, హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ వైరా ప్రాజెక్టు మత్స్య కార్మికుల ఆధ్వర్యంలో నిరసన తెలిపి తీవ్రంగా ఖండించడం జరిగింది. ప్రజలకు చెరువు నిండా చేపలు పోశాను అని చెప్పి ప్రజలను మోసం చేసి ఎటువంటి చేపలు పోయకుండా సభ్యులను మభ్యపెట్టి సభ్యులు చెరువులో చేపలు ఉన్నాయని అనుకొని ఒక్కో సభ్యుడు 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వలలు తీసుకుని వచ్చి చెరువులో దిగితే మనిషికి 50 కేజీలు కూడా అతడు పోసినటువంటి చేపలు పడలేదు.ఒక్కో సభ్యుడు తీవ్రంగా నష్టపోవడం జరిగింది.చెరువులో సహజసిద్ధంగా పెరిగే కొమ్ము జల్ల చుక్క పాంప్లెట్ గురకలు మగధమ్మ చేపలు పట్టుకొని కాలం వెళ్లదీస్తున్నటువంటి మత్స్యకారులను పూర్తిగా దోచుకునే విధంగా కాంట్రాక్టర్ ధర చెల్లించడం జరుగుతుందనీ ఈ విషయాన్ని గమనించిన మత్స్యకారులు వారి యొక్క సరుకును ఎక్కువ రేటు అమ్ముకునే ప్రయత్నం చేస్తుంటే కాంట్రాక్టర్ దౌర్జన్యంతో ఇద్దరు సభ్యులను తన గుండాల చేత స్వతహాగా దాడి చేయడం జరిగింది. ఈ దాడిని వైరా ప్రాజెక్ట్ మత్స్యకారులందరూ తీవ్రంగా వ్యతిరేకించి కొన్ని నిమిషాల పాటు రాస్తారోకో చేసి,బోనకల్లు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఎమ్మెల్యే ని కలిసి సభ్యులకు జరుగుతున్నటువంటి నష్టాన్ని గురించి వివరించడం జరిగింది.ఈ దౌర్జన్యాలను గురించి గత వారం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయికుమార్ కి మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక ఆలా కి ఖమ్మం జిల్లా ఫిషరీస్ ఏడి కి మెమోరండం ఇవ్వడం జరిగింది. కాంట్రాక్టు దోపిడి నుండి దమనకాండ నుండి సభ్యులను విడిపించి కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి సభ్యులు వారు స్వేచ్ఛగా తమ ఇష్టం వచ్చినటువంటి రేట్లకు అమ్ముకునే వెసులు బాటును కల్పించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మీకు నేను నిత్యం అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తున్నాం


**-సిపిఐ ధనుంజయ నాయుడు**



**హుజూర్ నగర్ ప్రతినిధి** బంగ్లాదేశ్లో హిందువుల పైన ఇతర మైనారిటీ వర్గాలపైన జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.మంగళవారం ఆయన హుజూర్ నగర్ నియోకవర్గం పాలక వీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూభారత ప్రభుత్వం అంతర్జాతీయంగా ఈ అంశాన్ని లేవనెత్తాలని, ప్రస్తుత బాంగ్లాదేశ్ ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో పరిస్థితి మెరుగుపడాలని సిపిఐ ఆశిస్తున్నది అని బంగ్లాదేశ్ లో మైనారిటీ మతస్థులైన హిందువులు బౌద్ధులు క్రైస్తవులు అహ్మదీయులు పై దాడులు నిలిపివేయాలని, ముఖ్యంగా హిందువులనే టార్గెట్ చేస్తున్న దాడులు ఆపి వారికి భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఆ దేశంలో శాంతి భద్రతలు పూర్తిగా నిర్వీర్యం అయినందున గత కొద్ది రోజులుగా హిందూ దేవాలయాలను మతపర మైన స్థలాలు వ్యాపార సంస్థలు మైనారిటీల ఇళ్ళు దెబ్బతిన్నాయని మానవ హక్కులు హరించి వేస్తున్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి గమనించి తగు చర్యలు చేపట్టాలని, ప్రపంచంలోని ఏ దేశంలో అయినా ఏ మతస్తులైనా మైనార్టీ వర్గాలపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి మాన ప్రాణాలను దోచుకొని వారి ఆస్తులు వారి మతపరమైన వారి నమ్మకాలపై దాడులు చేయటం సరి కాదని, ఎవరికి నచ్చిన దేవుడిని వారు పూజించుకుంటారని వారికి ఇష్టమైన మతంలో చేరతారని అంత మాత్రాన మైనారిటీ మతస్తులపై దాడి చేయడానికిఎవరికీ హక్కు లేదని మైనారిటీ మతస్తులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

## పావురాల గూడులో నాగుపాము ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** మధిర పట్టణం లోని ఎస్సీ కాలనీ సమీపంలో అత్యంత విషసర్పం నాగు పాము పావురాల గూడులో ప్రవేశించగా చుట్టూ చిన్న పిల్లలు మహిళలు ఉండటంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం నిర్వాహకుడు స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణకు తెలియజేశారు.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అత్యంత చాకచక్యంగా నాగుపామును బంధించి తిరిగి అడవిలోనికి వదిలివేశారు.చుట్టూ చిన్న పిల్లలతో ఉంటున్న కుటుంబం ఒక్కసారిగా నాగుపామును చూసేసరికి పెద్దవారు సైతం భయభ్రాంతులకు గురి కాగా అప్పటికే నాలుగు పావురాలను రెండు కోళ్లను కరిచి చంపిన నాగుపామును చాకచక్యంగా దోర్నాల రామకృష్ణ బంధించటంతో అందరూ ఊపిరి పీల్చుకొని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మీ ఇళ్లలో ఉన్న కోళ్ల గూడుల్లో గాని, పావురాల గూడుల్లో గాని, ముందుగా పరిశీలించిన తర్వాతనే దగ్గరకు వెళ్లాలని, లేనియెడల విశేషాలు గూడుల్లో చేరి కాటు వేసే ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రామకృష్ణ సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-కూసుమంచి ఎస్ఐ నాగరాజు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** డంప్ చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది.. పోలీసుల వివరాల ప్రకారం కూసుమంచి బోడియాతండా గ్రామంలో టిఎస్ 05 యుయే 8651 నెంబర్ గల టాటా ఏసీ ట్రాలీలో అక్రమంగా తరలిచడానికి సిద్ధంగా ఉన్న 40 క్వింటాల రేషన్ బియ్యాన్ని ముందస్తు సమాచారంతో కూసుమంచి ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలోనీ పోలీసుల బృందం పట్టుకుంది.తిరుమలాయ పాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి శంకర్ అనే వ్యక్తి , అజ్మీరా తండాకు చెందిన చందావత్ అశోక్ , పిండిప్రోలుకు చెందిన మెట్ట శ్రీను ,అజ్మీరా తండాకు చెందిన బోడ అనిల్ ,కూసుమంచి మండలం బోడియాతండాకు చెందిన బోడా లాల్ అనే వ్యక్తుల సహకారంతో గ్రామాలలో తిరిగి రేషన్ కార్డు దారుల నుండి కేజీ బియ్యం 10 రూపాయలకు కొని 15 రూపాయలకు అమ్ముతున్నారు. వీరి రేషన్ దందా గురించి విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ నాగరాజు తో పాటు ఏఎస్ఐ కృష్ణ ప్రసాద్ ,కానిస్టేబుల్స్ బ్రహ్మం ,రాంబాబు పాల్గొన్నారు.

## నాయిని ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జక్కుల




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** మంగళవారం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజాభవన్ లో విదేశీ పర్యటన ముగించుకొని హనుమకొండకు విచ్చేసిన సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం-సుస్వాగతం పలికిన 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి,మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిద్దిరాజుయాదవ్, బుందియాల్,కర్ణాకర్ రామ్,భరత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలి





## -ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహా తేజ రైస్ మిల్ ,ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నారుతామని ముందుకు వచ్చారు. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది . అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిధిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇతర ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున్న బోనాలు ఎత్తుకోగా శివసత్తులు శిగాలుగగా పోతారాజుల వీరంగం మధ్య అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ బోనాల పండుగ వేడుకల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# పరేడ్ గ్రౌండ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేపట్టనున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పెరేడ్ గ్రౌండ్ సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర ఆంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్య అతిధి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాల ప్రదానం లను అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్యం, వేడుకలకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే పిల్లలకు త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగా రిహార్సల్స్ చేసుకుంటే సమస్యలు రావని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ. నరేష్ కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏసీపీ సి. సుశీల్ సింగ్, ఆర్ఎంఓ రాజశేఖర్ అర్బన్ తాసిల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ఐ కామరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సైబర్ క్రైమ్ పై అవగాహన





## -పాల్గొన్న ఏ.సి.పి.రమేష్ కుమార్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివేకానంద యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన డ్రగ్స్ అండ్ సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సులో ఏ.సి.పి.రమేష్ కుమార్ మాటలాడుతూ డ్రక్స్ అండ్ సైబర్ క్రైమ్ పై అవగాహనతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అంటూ చదువుపై దృష్టి సారించి ఒక మంచి ఫోజీషన్లో ఉంటే సమాజంలో మీకు మంచి గుర్తింపు కలుగుతుంది.మరియు సైబర్ క్రైమ్ పైన అవగాహన కలిపిస్తూ ఫోన్ కు తెలియని వ్యక్తులు నుంచి వచ్చే ఓ.టి.పి.కానీ ఆఫర్స్ వచ్చాయని మీ ఫోన్ కి లింక్ వచ్చి ఓపెన్ చేయమనీ అడుగుతే చాలా అప్రమత్తంగా ఉండాలని తెల్పారు. ఎవరన్నా డబ్బులు కాజేస్తే వెంటనే 193 కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ కోఫౌండర్ బీర్ల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా క్రీడల పట్ల ఎంతో శ్రద్ధగా ఉండాలని యాంటీ సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్త వహించాలని పిల్లలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. మరియు రఘునాథపురం గ్రామంలో చదువుకునే రోజుల్లో నేను ఇక్కడ ట్యూషన్ కోసం సైకిల్ పై వచ్చి సంధిల జనార్దన్ అమరలింగం ఉపాధ్యాయులు వద్దకు వచ్చినం అని గుర్తుచేస్తూ రఘునాథపురం గ్రామానికి అన్ని విధాలుగా సహాయసహకారాలు వుంటాయని తెల్పారు. గ్రామాల్లోని సి.సి.కెమెరాలు పనిచేయకుండా నిరుపయోగంగా ఉన్నవాటిని వైర్ లెస్సు విధానంతో పునప్రారంభం చేయుటకు తను సహకారాన్ని అందిస్తానని తెల్పారు. పాఠశాలలో విద్యార్థులకు 15 ఆగస్టు సందర్భంగా క్రీడల బహుమతులు తనవంతుగా ఇవ్వనున్నట్టు తెల్పారు. పాఠశాలకు కొత్తగా వచ్చిన పి.ఈ.టి. ఉపాధ్యాయుడిని ఏ.సి.పి. అభినదించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. కొండలరావు, యాదగిరిగుట్ట టౌన్ సి.ఐ. రమేష్, రాజపేట యస్.ఐ. ఉపేందర్, పోలీస్ సిబ్బది, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్లయదేశ్ మరియు గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ మరియు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ,ఉపాధ్యాయులు, గ్రామంలోని యువకులు అందరూ కలిసి పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరేద్దాం

## -బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి జాతీయ జెండాను తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ మనం నివసించే ఇంటిపై జాతీయ జెండాను ఎగరేద్దాం అని బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మనలో ఉన్న జాతీయ భావాలను తెలియజేస్తూ భారతమాతాకి వందనం సమర్పిస్తూ ఎందరో మహానుభావులు త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్రానికి చిహ్నంగా జాతీయ జెండాను ప్రతీ ఇంటి మీద ప్రతి వాడలో, వీధి వీధినా ఎగరేద్దాం అని అన్నారు. ప్రాంతాలు, మతాలు వేరు అయిన మనమందరం భారతీయులం అని ఇదొక గొప్ప అవకాశం కాబట్టి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి గర్వంగా భారత్ మాతా కీ జై జైహింద్ జై తెలంగాణ చెప్పుకుందాం అని అన్నారు . ప్రతీ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకుందాం అని అన్నారు . ఆగష్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేద్దాం అని స్వరాజ్యం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలను మన భావి తరాలకు అందిద్దాం అన్నారు . ప్రతి ఒక్కరు వాట్సప్ ప్రొఫైల్ పిక్చర్ గా త్రివర్ణ పతాకం పెట్టుకోవాలి అని కోరారు . ప్రతి ఒక్కరు గుడ్ మార్నింగ్ బదులుగా జై హింద్ అని పలకరించుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు.

# ఖబడ్దార్ హరీష్ నోరు అదుపులో పెట్టుకో

## -కాంగ్రెస్ పార్టీ, జిల్లా ఓ బి సి, జనరల్ సెక్రటరీ ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

**తరంగాలు /ఖమ్మం టౌన్**



రాజకీయాలలో మచ్చలేనీ మహానాయకుడు మా తుమ్మల నాగేశ్వరరావు తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో తనకోసం తన స్వార్థం కోసం తన కుటుంబం కోసం ఏనాడు ఆలోచించని వ్యక్తి మా తుమ్మల, అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శలు నీ రాజకీయ భేలతనానికి నిదర్శనం. తన రాజకీయ జీవితంలో నీలాంటి నాయకులని ఎంతోమందిని చూసి ఉంటారు. మరెంతో మందిని నీకంటే గొప్ప నాయకులుగా తయారు చేసిన వ్యక్తి మా తుమ్మల అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శ ఆకాశం మీద ఉమ్ము వేసిన చందంగా ఉంటుంది. విమర్శించే ముందు వెనకా ముందు చూసుకో హరీష్... నువ్వు, నీ మామ, నీ బామ్మర్ది కలిసి తెలంగాణా ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్ల రూపాయలు సంపాదించారు. ఇది జగమెరిగిన సత్యం, అందరికీ మీలాంటి అవినీతి చరిత్ర వుంటుందని అనుకోకండి... తాను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుబడిన నిత్య కృషీవలుడు తుమ్మల నాగేశ్వరరావు. ఏ మాత్రం క్యారెక్టర్ లేని నువ్వు ఆయన్ని విమర్శించే అంత వాడివా హరీష్ ఇంకోసారి తుమ్మల నాగేశ్వరరావు మీద మాట త్రుల్లితే ప్రజలే నీకు తగిన బుద్ధి చెప్తారు. నువ్వెంటో, నీ చరిత్రేంటి అనేది తొందర్లోనే బయట పెడతాం. హరీష్ ఖబడ్దార్ అని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# తుది దశకు చేరుకున్న నయీమ్ నగర్ పెద్దమోరి నిర్మాణం

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



తుది దశ పనులకు చేరుకున్న నయిం నగర్ (పెద్దమోరి) నిర్మాణ పనులను పరిశీలించిన వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ తానాజీ వాకడే జరుగుతున్న పనులను మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. నిర్ణత సమయానికి అందేలా పనులను వేగవంతం చేయాలనీ సూచించారు. ఇటు బ్రిడ్జి నిర్మాణ పనులు,సైడ్ కాలువ పనులు బ్రిడ్జి కి ఇరువైపులా సుందరికరణ పనులు సమపాలుగా చేయాలనీ తెలిపారు.నిర్మాణ దశలో ప్రజలకు పాదాచార మార్గాన్ని కూడా అందుబాటులో ఉంచాలని,తాత్కాలిక ప్రజా రవాణాలో ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబూ బకర్,విజశ్రీ సయ్యద్ రాజాలి,ఎస్ ఈ స్మార్ట్ సిటీ ప్రవీణ్ చంద్ర, జిడబ్లు ఎం సి, ఈ ఈ రాజయ్య,ఇరిగేషన్ డి ఈ ఈ హర్ష వర్ధన్, జి డబ్లు ఎం సి,సి హెచ్ ఓ రమేష్,పిఎంసి స్మార్ట్ సిటీ టీం, నేషనల్ హైవే ఎ ఇ చేతన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వాలి,గురుకులాలు అభివృద్ధి చేయాలి

**-సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం.**

**-పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని విద్యార్థి సమస్యలుగురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7,000 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు అభివృద్ధి చేయాలి గురుకుల పాఠశాలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీలుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లు అయితే గిట్ల ఓర్వలేరా హామీలు ఇచ్చితప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉడికించి కొట్టింది మరువకురి మల్లాది కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి,చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో గొలుసులమధు,వైష్ణవి,మహేష్,విఘ్నేశ్వరి,సంధ్య, మారుతి,భాస్కర్, ఉమాదేవి, వాసు,తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రైతు నేస్తం దృశ్యశ్రవణ కార్యక్రమం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్( దృశ్యశ్రవణ ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమం లోభాగంగా రైతులకు మొక్కజొన్న మరియు చిరుధాన్యాల పంటల యాజమాన్య పద్ధతుల పైన శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది మరియు రైతుల సందేహాలను కూడా అడిగి తెలుసుకుని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు ఏ డి ఏ వెంకటేశ్వర్ రావు ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ విస్తరణ అధికారినీ చేగూరి మనీషా మరియు వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొనడం జరిగింది.

## హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన

**-రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**




**తరంగాలు గజ్వేల్**
బాంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు. హిందువులకు అన్ని విధాల రక్షణ కల్పించాలని డిమాడ్ చేశారు.హైదవ సోదరులు యెలగందుల రాంచంద్రం, పనిధర్ శర్మ, దూబకుంట ప్రభాకర్, గంగిశెట్టి ఉమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరధి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల పోషకాహారోత్సవం



**తరంగాలు కుత్బుల్లాపూర్**
భాగ్యరధి డిగ్రీ కళాశాల న్యూట్రిషన్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం,పాకశాస్త్రనైపుణ్యాలను ప్రదర్శించడం, పోషకాహారం ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫెస్టివల్‌లో ఆరోగ్యకరమైన స్నాక్స్, సమతుల్య భోజనం, విద్యార్థులు తయారుచేసిన వినూత్న వంటకాలను అందించే వివిధ స్టాల్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు,అధ్యాపకులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఫుడ్ ఫెస్టివల్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ గోవింద రెడ్డి ద్వారా ప్రారంభించబడింది, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు పోషకాహార అవగాహనను ప్రోత్సహించడంలో విద్యార్థుల ప్రయత్నాలను అభినందించారు.

ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది
- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు
- స్థిరమైన ఆహార ఎంపికలు
- ఆహార భద్రత మరియు నిర్వహణ
- వంటకాల్లో సాంస్కృతిక వైవిధ్యం సాంప్రదాయం నుండి ఆధునిక వంటకాల వరకు తయారుచేసిన విభిన్న రకాల వంటకాల్లో విద్యార్థుల సృజనాత్మకత ఉత్సాహం స్పష్టంగా కనిపించాయి.

## గ్రామాల్లో నాటిన మొక్కలను పరిశీలించిన ఎంపీడీఓ రాములు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండలంలోని గ్రామాలైన కొరటికల్, పల్లెపహాడ్ , సింగారం ,మోదుగుకుంటా గ్రామాల్లో పర్యటించి కంపోస్ట్ షెడ్ , వనమహోత్సవం నందు నాటిన మొక్కలను ఎంపీడీఓ రాములు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కంపోస్టు షేడ్డు నందు కంపోస్టు ఎరువును తయారు చేయాలని అన్నారు. వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకోవాలని అన్నారు. కంపోస్టు షేడ్డులో తయారైన ఎరువును మొక్కలకు వాడుకోవాలని అన్నారు.వీరివెంట ఏపీఓ బోడిగే రమేష్ , టీఏ జమాండ్ల యాదిరెడ్డి ఆయా గ్రామాల కార్యదర్శులు నరేందర్ సుజాత ,శేఖర్ ,స్వామి , ఫీల్డ్ అసిస్టెంట్స్ సుమలత , శైలజ , నాగమణి వున్నారు.

## "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంతో ఐక్యతను చాటాలన్న ఎమ్మెల్యే.



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ జిల్లా తపాలాధికారి జి. సంపత్ రెడ్డి "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంపై కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ సందేశ ప్రతితో పాటు జాతీయ జెండాను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో దేశ ప్రజలంతా పాల్గొని ఐక్యతను చాటాలన్నారు.

## 41 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**-ఎం.సీ కోటి రెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 41 మంది అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి 14 లక్షల 40 వేల 500 రూపాయలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కులను మంగళవారం మిర్యాలగూడ పట్టణము హౌసింగ్ బోర్డు ఎమ్మెల్సీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ ఎం సి కోటి రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు ఉన్నారు..

## పాఠశాలలో పిల్లలు ఉన్నారు కానీ చదువు చెప్పే పంతులు లేడు

**-వివిధ పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన ఎంఈఓ శ్రీధర్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో చదువు చెప్పే పంతులు లేకుండా ఎనిమిది రోజుల నుండి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ పాఠాలు చెప్పే టీచర్ మరో ఊరికి ప్రమోషన్ పై వెళ్లడంతో పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు గత శుక్రవారం వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు ప్రస్తుతం సర్వేపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ సంతోష ని తుక్కాపురంలోని పాఠశాలకు తాత్కాలికంగా నియమించిన ఎంఈఓ శ్రీధర్ . దీనికి గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం రోజు తుక్కాపురం స్కూల్ ని కూరెళ్ళ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మిర్యాల దామోదర్ సందర్శించి నూతనంగా వచ్చిన టీచర్ సంతోషకు గ్రామంలో పిల్లలను అధిక సంఖ్యలో స్కూల్ కు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మిర్యాల దామోదర్, సి ఆర్ పి నరసయ్య, టీచర్ సంతోషం పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## చెట్లు ప్రగతికి మెట్లు చెట్ల పెంపకం తోనే పర్యావరణ సమతుల్యత

**-అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులను అభినందించిన పివి ప్రభాకర్ రావు**



తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

చెట్లు ప్రగతికి మెట్లు, చెట్ల పెంపకం తోనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆసేజ్ వరల్డ్ మిషిన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అంతర్జాతీయ సేవా స్వచ్ఛంద గ్రూపు నేరేడ్మెట్ లోని ట్రీ పార్కు వద్ద చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇష్టానుసారం చెట్లు నరకడం వల్ల ప్రస్తుతం ప్రపంచం గ్లోబల్ వార్మింగ్ ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత రోజుల్లో చెట్లు నరకడం వలన నీరు గాలి కాలుష్యం అవుతున్నాయని ఆయన అన్నారు. సహజ వనరులు తగ్గిపోవడంతో పాటు కాలుష్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు చేస్తున్న ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. అసెజ్ దక్షిణ కొరియా విద్యార్థులు ముఖ్యఅతిథిగా వచ్చిన పీవీ ప్రభాకర్ రావు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు లను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు,సంస్థ ప్రతినిధులు ,హైదరాబాద్ పట్టణం అసేజ్ విద్యాలయ విద్యార్థులు, సీ.ఎస్.పి ఇన్స్పెక్టర్, అధికారి సల్మాన్ రాజ జిహెచ్ఎంసి మల్కాజిగిరి అధికారి మహేశ్వర్, జిహెచ్ఎంసి అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

**-పుట్టిన ప్రాంతం,కన్న తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలి**

**-కష్టంగా కాదు.. ఇష్టంగా చదవాలి**

**-చదువుకున్న కాలేజీకి అతిథిగా రావాలి**

**-సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి. లక్ష్మీనారాయణ**

**-విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకం**

**-ఘనంగా మోషన్ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు**

**-మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**






తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మోషన్ జూనియర్ కాలేజ్ ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.సెలబ్రేషన్స్ కు ముఖ్యఅతిథిగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి మంచి కళాశాలలో జాయిన్ చేయించారు, దాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అనేక సాధనాలు మనకు అందుబాటులో ఉన్నాయని వాటిలో ముఖ్యంగా మొబైల్ దానిని విద్యార్థులు రెండు సంవత్సరాలు పక్కకు పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతూ ఇంతకు ముందు కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.విద్యార్థులు తము నేర్చుకునే దానిని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని,ఇష్టంగా నేర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది అన్నారు.టైం అనేది చాలా ముఖ్యమైనది ఏదైనా విషయం పైన పదివేల గంటలు శ్రద్ధ పెట్టగలిగితే దానిని సాధించడం చాలా సులువు అవుతుంది కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలలో 10,000 గంటలు తమ లక్ష్యం కోసం పనిచేసేలా కృషి చేయాలి అన్నారు.స్నేహితులను ఎన్నుకోవడంలో కూడా మంచి స్నేహితులను ఎంచుకోవాలి, ఎవరివల్ల అయితే మన విలువ పెరుగుతుందో వారిని ఎంచుకొని పరీక్షలను పండుగలాగా చూడాలి, పరీక్షలు అంటే భయపడకుండా ఇష్టంగా సెలబ్రేట్ చేసుకునే విధంగా ఉండాలన్నారు. నిద్ర అనేది విద్యార్థులకు చాలా ముఖ్యం కనీసం ఏడు గంటలైనా నిద్రపోవాలి రోజులో అరగంటైనా ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయడం వల్ల శరీరం మెదడు రెండు ఉత్తేజపరిచి ఉత్సాహంగా మారుతామన్నారు. ఎప్పుడూ విద్యార్థుల మార్కులను అందరి ముందు డిస్ప్లే చేయకుండా వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలని అధ్యాపకులకు సూచించారు. మనం పుట్టిన ప్రాంతం మనల్ని కన్న తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగి మనం చదువుకున్న కళాశాలకే ముఖ్యఅతిథిగా హాజరయ్యే విధంగా మారాలి అన్నారు. మన సంతకం ఆటోగ్రాఫ్ గా మారేలా కృషి చేయాలని అన్నారు. కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలు ఎవరైతే కష్టపడతారో వారు విజయం సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకొని జీవితాంతం చాలా ఆనందంగా గడుపుతారని ఎవరైతే ఈ రెండు సంవత్సరాలు ఎవ్వరు ఎంజాయ్ చేస్తారో వారు జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని, అందుకోసం ఈ రెండు సంవత్సరాలు విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్స్ చిర్ర గణేష్, శరత్,పేరుమాండ్ల అనిల్, కాలేజీ కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్,సాహిల్ కత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దమన్,అవినాష్, సురేందర్, కాలేజీ సిబ్బంది మురళి,రమేష్, సాగర్, రాజు, శశి, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప,మమత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలపై ఏసీబీ దాడులే కాదు, సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి నిధులు,కేటాయించి సిబ్బంది,నియమించాలి

**-టి ఎస్ ఎస్ ఎ .అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మహేశ్, దామల సత్యం.**

**-తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్.**

**-మెస్ చార్జీలు కూడా పెంచాలి,**

**-రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కంపెనీ ఏర్పాటు చేయండి.**

**-విద్యార్థులకు చెల్లించవలన లిడైట్ బకాయిలు ,ఫీజు రీయింబర్స్మెంట్ పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి**



తరంగాలు/ఖమ్మం ప్రతినిధి/

ఈ సందర్భంగా టిఎస్ఎస్ఏ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్, దామల సత్యం, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ , గురుకులాల,కు రావలసిన డైట్ బిల్లులు కానీ సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి గాని బిల్లులు విడుదల చేయకపోగా అష్ట కష్టాల్లో ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ, వసతి గృహాల కు సరైన సిబ్బంది లేక అరకొర సిబ్బందితో పని వెళ్లబుచ్చుతున్న సంక్షేమ వసతి గృహాల పరిస్థితి, ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన అనేక సమస్యలు అలాగే మిగిలిపోయినవి, ఇప్పటివరకు డైట్ బిల్లులు విడుదల చేయకపోవడం శోచనీయం, విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వాలు ఆడినట్లే ,ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల మొండివైఖరి చూపుతూ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు, వసతి గృహాలకు చెల్లించవలసిన బకాయిలను ,చెల్లించకుండా ఏసీబీ దాడులతో రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలలో, గురుకులాల్లో అడ్డలెత్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వం, అదే విధంగా సంక్షేమంపై అభిమానం ప్రేమ పేద ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులపై అభిమానం ఉంటే వారికి రావలసిన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి ఎలాంటి దాడులైన చేసుకోవచ్చని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ,ఈ సందర్భంగా తెలియజేస్తుంది ,ఇంతవరకు సంక్షేమ మంత్రిని కేటాయించ పోవడం చాలా దారుణం, విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఇంకా దారుణం ,ఇకనైనా ఈ ప్రభుత్వం మేల్కొని ,విద్యాశాఖ మంత్రిని ,సంక్షేమ శాఖ మంత్రిని కేటాయించాలని ,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు కోరుచున్నరు.

## కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



మోత్కూరు తరంగాలు :

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి ధర్మాపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మోత్కూర్ మండల కాంగ్రెస్ టౌన్ కాంగ్రెస్ వారి ఆదేశాల మేరకు ధర్మాపురం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా అంకర్ల రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వర్రె మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జినుకల కనకయ్య సమక్షంలో గ్రామ కమిటీ యూత్ విభాగం కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులుగా నల్ల లింగయ్య, వర్రె లింగయ్, గ్రామ శాఖ అధ్యక్షులుగా అంకర్ల రమేష్, ఉపాధ్యక్షులుగా వర్రె వెంకటయ్య ప్రధాన కార్యదర్శిగా ఎల్లంల మదర్,కార్యదర్శిగా వర్రె సోమయ్య,కోశాధికారిగా అంబటి నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది. తదుపరి యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వర్రే మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎల్లంల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి నాగరాజు, కార్యదర్శిగా ఎనుగుల నరేష్,కోశాధికారిగా వర్రే లోకేష్ లను ఎన్నుకున్నారు.

## వెల్దండ మండల కేంద్రంలో కోతుల బెడద భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



వెల్దండ తరంగాలు

వెల్దండ మండల కేంద్రంలో ఇంటి ఇంటి పైనకు ఎక్కగా ఇంటి పైన కోతులు వెంట పడ్డాయి మహిళ భయపడి పైకప్పు నుంచి కిందపడిన మహిళ కు గాయాలు అయ్యాయి. గ్రామంలోని ప్రజలు కోతుల బెడద నుండి కాపాడమని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా

## సతీష్ డప్పు కళా బృందం డప్పు దరువు మోగనుంది






తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి

రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొంటున్నారు. సతీష్ డప్పు కళా బృందం ప్రతిభను చాటునున్నారు. తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ గారి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ అన్న గారి సౌజన్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో డప్పు ప్రదర్శనకీ అవకాశం రావడం సంతోషకారం అని అన్నారు. మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధానిలో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గోల్కొండ కోటలో పాల్గొనే డప్పు కళాకారులూ అందరు హుజుర్నగర్ నియోజకవర్గానికి చెందిన వారే కావడం సంతోషకారంగా ఉన్నది అని అన్నారు.

# బిజినెస్

## ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పనున్న
# ఆర్బీఐ తగ్గనున్న ఈఎంఐ ల భారం

## రూ.73 వేలకు చేరువలో బంగారం.. ఫ్లాట్‌గా వెండి ధరలు..!




దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు తిరిగి పెరుగుతున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.500 వృద్ధితో రూ.72,850లకు చేరుకున్నది. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా దేశీయ మార్కెట్లోనూ బంగారానికి డిమాండ్ పెరిగింది. సోమవారం 10 గ్రాముల బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,350 వద్ద స్థిర పడింది. 99.5 స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.500 పెరిగి రూ.72,500 వద్ద నిలిచింది. రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పెరగడం వల్లే బంగారం ధర పెరుగుదలకు కారణం అని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు కిలో వెండి ధర మంగళవారం ఫ్లాట్ గా కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1.30 డాలర్లు పెరిగి 2,502.70 డాలర్లకు చేరుకున్నది. పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తున్నందు వల్లే బంగారం ధర పెరుగుతున్నదని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడం దీనికి కారణం అని పేర్కొన్నారు. మరోవైపు యూఎస్ ట్రెజరీ బాండ్లు బలహీన పడటంతోపాటు వచ్చేనెల 18న జరిగే యూఎస్ ఫెడ్ రిజర్వ్ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి ధర దిగి వచ్చి 27.81 డాలర్లకు పరిమితమైంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పనుంది. ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న ఇండియాలో పరిస్థితులు ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్నాయి. దీంతో మరుసటి ద్రవ్య పరపతి సమావేశంలో RBI కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అక్టోబర్ 2024లో రిజర్వ్ బ్యాంక్ పాలసీ రేట్లను సమీక్షించనుంది. అప్పుడు ఖరీదైన EMI ల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఫిబ్రవరి 2023 నుంచి రెపో రేటులో ఎటువంటి మార్పులు చేయలేదు. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ టార్గెట్‌కు అనుగుణంగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో వడ్డీ రేట్లు తగ్గించవచ్చనే విశ్లేషణలు ఊపందుకున్నాయి. వినియోగదారుల ధరల సూచీ ( CPI ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం లక్ష్యమైన 4




శాతానికి తగ్గడం ఐదేళ్లలో ఇదే తొలిసారి. దీంతో సెంట్రల్ బ్యాంక్ రెపో రేటులో కోత విధించినట్లయితే, అందుకు అనుగుణంగా సాధారణ ప్రజలు నెలవారీ వాయిదాలు కూడా తగ్గుతాయి. రానున్న ద్రవ్య విధాన సమీక్షలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చు. పాలసీ రేటును నిర్ణయించేటప్పుడు అనేక ఆర్థిక సూచికలతో పాటు రిటైల్ ద్రవ్యోల్బణం డేటాను కూడా RBI పరిగణనలోకి తీసుకుంటుంది. అది పెరిగినప్పుడు వడ్డీ రేట్లను పెంచడం, తగ్గినప్పుడు తగ్గించడం సాధారణంగా జరుగుతూ ఉంటుంది. ఆగస్టు 8 2024న జరిగిన ద్రవ్య సమీక్షలో వరుసగా తొమ్మిదోసారి రెపో రేటును 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే మీటింగ్‌లో రేట్ల తగ్గింపు గురించి సెంట్రల్ బ్యాంక్‌పై ఒత్తిడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మేరకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తన నివేదికలో అంచనా వేసింది. గతేడాదితో పోలిస్తే రుతుపవనాలు మెరుగ్గా ఉండటం, ఎక్కువగా పంటలు వేయడం వల్ల ఆహార ద్రవ్యోల్బణం కూడా దారిలోకి వస్తుందని భావిస్తోంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఏకంగా రెండు సార్లు వడ్డీ రేట్లు తగ్గించే అవకాశమూ లేకపోలేదని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆ మూడు కార్లకు పోటీగా ఎంజీ మోటార్ విండ్సార్ ఈవీ.
## సెప్టెంబర్ 11న లాంచింగ్..!

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా భారత్ మార్కెట్లో తన మూడో ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. సెప్టెంబర్ 11న విండ్సార్ ఈవీ కారును ఆవిష్కరించనున్నది. కామెట్ ఈవీ జడ్ఎస్ ఈవీ తర్వాత మార్కెట్లోకి వస్తున్న మూడో కారు విండ్సార్ ఈవీ టాటా నెక్సాన్.ఈవీ, మహీంద్రా ఎక్స్‌యూవీ400, టాటా కర్వ్.ఈవీ కార్లకు గట్టి పోటీ ఇచ్చే తొలి ఇంటెలిజెంట్ సీయూవీ కారు ఎంజీ విండ్సార్ ఈవీ . ఎంజీ విండ్సార్ ఈవీ కారులో రేర్ అండ్ ఫ్రంట్‌లో డే టైం రన్నింగ్ ల్యాంప్స్ ఎల్ఈడీ లైటింగ్, లైట్ బార్స్ ఉంటాయి. ఎయిరో డైనమిక్స్ మెరుగుదల కోసం డోర్ హ్యాండిల్స్ బాడీ వర్క్ తోపాటు సిట్ ఫ్లష్ గా ఉంటాయి. టూ-స్పోక్ స్టీరింగ్ వీల్,పనోరమిక్ సన్ రూఫ్, అంబియెంట్ లైటింగ్, బ్లాక్ అప్ హెూల్ స్టరీ, 135- డిగ్రీ రీక్లైన్ ఫంక్షన్' వంటి ఫీచర్లతో మల్టీ



ఫంక్షనల్ యూనిట్‌గా ఉంటుంది. టచ్ స్క్రీన్ ఇన్ ఫోటైన్ మెంట్ సిస్టమ్ విత్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లలో 'క్లౌడ్ ఈవీ' పేరుతో ఎంటరైంది. క్రాస్ ఓవర్ ఎక్స్ టీరియర్ స్టైల్, టూ చార్జింగ్ ఇన్‌లెట్స్, స్లీక్ ఎడ్ లైట్ యూనిట్స్, 18-అంగుళాల అల్లాయ్ వీల్స్ మీద ఆల్ రౌండ్ కెమెరాలు నిలిచి ఉంటాయి ఎంజీ విండ్సార్ ఈవీ కారు 50.6 కిలోవాట్ల ఎల్ఎఫ్‌పీ బ్యాటరీ ప్యాక్‌తో వస్తోంది. సింగిల్ చార్జింగ్‌తో 460 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫాస్ట్ చార్జర్ సాయంతో ఈ కారు బ్యాటరీ 30 నిమిషాల్లో 30-100 శాతం చార్జింగ్ అవుతుంది. సింగిల్ ఎలక్ట్రిక్ మోటార్ తో వస్తోందీ

## కోహ్లీ రూ. 30 కోట్లకు పైగా అమ్ముడుపోతాడు

వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మీడెస్ కీలక వ్యాఖ్యలు ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో చాలాసార్లు వేలం నిర్వహించిన ప్రముఖ వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మీడెస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రపున ఆడుతున్న విరాట్ కోహ్లీ 2025 ఐపీఎల్ వేలంలోకి వస్తే.. అతను ఈజీగా 30 కోట్ల రూపాయలకు పైగా పొందగలడని హ్యూ ఎడ్మీడెస్ చెప్పారు. కాగా.. విరాట్ కోహ్లి తన కెరీర్ ప్రారంభం నుండి ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ఆ జట్టు కూడా అతనిని ప్రతీసారి రిటైన్ చేసుకుంటుంది. కాగా.. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు వేలంలో పాల్గొనలేదు. ఐపీఎల్ 2008లో కూడా అతన్ని U 19 డ్రాఫ్ట్ నుండి ఆర్సీబీ సొంతం చేసుకుంది. అప్పటి నుండి.. అతను ఆర్సీబీ తరుపునే ఆడుతున్నాడు. ఫ్రాంచైజీ కూడా అతనిని వదిలిపెట్టడం లేదు. అయితే.. 17 సీజన్లలో ఆ జట్టు ఒక్క టైటిల్




కూడా సాధించలేకపోయింది. కానీ ఇప్పటికీ జట్టు విరాట్ కోహ్లీపై నమ్మకం ఉంచుకుంది. ఇప్పటివరకూ ఆర్సీబీ ఇతర ప్లేయర్లను వదిలేసినా.. విరాట్‌ను అస్సలు వదిలిపెట్టలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కూడా ఆర్సీబీ విరాట్‌ను రిటైన్ చేస్తుంది. క్రిక్‌బ్లాగ్‌కి చెందిన అరవింద్ కృష్ణన్‌తో హ్యూ ఎడ్మీడెస్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ వేలంలోకి వస్తే అతను రూ. 30 కోట్లకు పైగా పొందగలడని చెప్పారు. 'విరాట్ కోహ్లీని వేలంలో ఉంచడం అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నానని.. ధరను బట్టి చూస్తే రూ. 30 కోట్లకు పైగా పలుకుతాడని భావిస్తున్నాను'. అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. లీగ్ చరిత్రలో 8000 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 38.67 స్ట్రైక్ రేట్‌తో 132 పరుగులతో 8004 పరుగులు చేశాడు. టోర్నీ చరిత్రలో విరాట్ ఓ7 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు సాధించాడు.

# స్పోర్ట్స్

## 20 బంతుల్లో 5 వికెట్లు..



ఇంగ్లండ్‌లో జరిగిన హండ్రెడ్ లీగ్‌లో న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ మెరుపు దాడితో అందరి దృష్టిని ఆకర్షించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బర్మింగ్‌హామ్ ఫీనిక్స్, ట్రెంట్ రాకెట్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ జట్టు టిమ్ సౌథీ ధాటికి తడబడింది. డేంజరస్ బౌలింగ్‌తో దాడి చేసిన టిమ్ సౌథీ కేవలం 20 బంతుల్లో 13 డాట్ బాల్స్ వేశాడు. 12 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు కూడా తీశాడు. సౌథీ గట్టి ధాటికి ట్రెంట్ రాకెట్స్ జట్టు 100 బంతుల్లో 118 పరుగులు చేసింది. 119 పరుగుల సులువైన లక్ష్యంతో బరిలోకి దిగిన బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ తరపున ఓపెనర్ బెన్ డకెట్ 30 పరుగులు చేయగా, లియామ్ లివింగ్‌స్టోన్ 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. జాకబ్ బెతెల్ 93 బంతుల్లో అజేయంగా 38 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో బర్మింగ్‌హామ్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో ట్రెంట్ రాకెట్స్ జట్టు హండ్రెడ్ లీగ్ నుంచి నిష్క్రమించింది. ఇప్పటి వరకు ట్రెంట్ రాకెట్ 7 మ్యాచ్‌లు ఆడగా 3 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీని ద్వారా, 2024 హండ్రెడ్ లీగ్ నాకౌట్ దశకు చేరుకోవడంలో విఫలమైంది.

**ఇరు జట్లు:**

ట్రెంట్ రాకెట్స్ (ప్లేయింగ్ ......బాంటన్ (కీపర్), అలెక్స్ హేల్స్, జో రూట్, టామ్ అల్సోప్, రోవ్‌మన్ పావెల్, ఇమాద్ వాసిమ్, లూయిస్ గ్రెగొరీ(కెప్టెన్), క్రిస్ గ్రీన్, జాన్ టర్నర్, ల్యూక్ వుడ్, సామ్ కుక్.

బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ (ప్లేయింగ్ ....బెన్ డకెట్, మోయిన్ అలీ(కెప్టెన్), జామీ స్మిత్(కీపర్), లియామ్ లివింగ్‌స్టోన్, డాన్ మౌస్లీ, జాకబ్ బెథెల్, బెన్నీ హెూవెల్, సీన్ అబాట్, ఆడమ్ మిల్నే, టిమ్ సౌతీ, క్రిస్ వుడ్.

## భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో మరిన్ని
## పతకాలు సాధించాలి

పారిస్ ఒలింపిక్స్ 2024లో దేశ పతాకధారిగా నిలవడం గర్వించదగ్గ విషయమని పిస్టల్ షూటర్ మను భాకర్ అన్నారు. పారిస్‌లో రెండు పతకాలు సాధించిన భారత పిస్టల్ షూటర్ మను భాకర్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలపై కన్నేసింది. పతకాలు సాధించేందుకు తాను ఎంతో కష్టపడ్డానని చెప్పారు. భవిష్యత్తులో తాను ఒకే ఒలింపిక్స్‌లో రెండు కంటే ఎక్కువ పతకాలు సాధించగలిగితే అది గొప్ప అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే.. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన చూపించగలం.. తద్వారా భవిష్యత్తులో భారత్‌కు మరిన్ని ఒలింపిక్ పతకాలు సాధించాలని కోరుకుంటున్నానని మను భాకర్ చెప్పారు. 22 ఏళ్ల మను ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఆమె మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత.. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకాలను సాధించింది. ఆమె




25 మీటర్ల పిస్టల్‌లో స్వల్ప తేడాతో కాంస్యం గెలుచుకోలేకపోయింది. కాగా.. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకలో వెటరన్ హాకీ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్‌తో కలిసి మను భారతదేశ పతాకధారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మను భాకర్ మాట్లాడుతూ.. "ఇది జీవితంలో ఒకసారి జరిగే అనుభవం" అని చెప్పింది. దీనిని తాను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపింది. శ్రీజేష్ భయ్యాతో తనకు చాలా మంచి అనుబంధం ఉందని.. ఆయన తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు.. అతను చాలా స్నేహపూర్వకంగా, సహాయకారిగా.. మర్యాదగా ఉంటాడని పేర్కొంది. అలాగే పారిస్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో శ్రీజేష్ తనకు మంచి సపోర్ట్ అందించాడని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. మను భాకర్ మూడు నెలల విరామం తీసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఆమె అక్టోబర్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరంగా ఉంటుంది. ఆమె కోచ్ జస్పాల్ రాణా మాట్లాడుతూ.. ఆమె మూడు నెలల విరామం తీసుకుంటున్నందున అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో ఆడే అవకాశం లేదన్నారు. ఆమె చాలా కాలంగా కష్టపడుతోంది కాబట్టి ఇది సాధారణ విరామం అని అన్నారు. కాగా.. అక్టోబర్ 13 నుంచి 18 వరకు ఢిల్లీలో షూటింగ్ ప్రపంచకప్ జరగనుంది. అయితే.. 2026లో జరిగే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొంటుందని జస్పాల్ తెలిపారు.

# నా పై వార్తలు రాసే ముందు సంప్రదించరా

## -డేటింగ్‌పై సోషల్ మీడియా ప్రచారంపై కృతి ఆగ్రహం



తనకంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన రూమర్స్ ఎంతో బాధించాయని నటి కృతిసనన్ అన్నారు. యూకేకు చెందిన కబీర్ బహియాతో కృతి డేటింగ్ చేస్తున్నట్లు ఇటీవల కొన్ని రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఆమె పుట్టినరోజు వేడుకను కబీర్‌తో కలిసి చేసుకున్నారని ఊహాగానాలు వినిపించాయి. వీళ్లిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. 'నా గురించి తప్పుడు సమాచారాన్ని రాసినప్పుడు నాతో పాటు నా కుటుంబం కూడా బాధపడుతుంది. దాని వల్ల వచ్చే పరిణామాలు మేమంతా ఎదుర్కోవాలి. ఎలాంటి వార్తలైనా సోషల్ మీడియా ద్వారా త్వరగా ప్రజల్లోకి వెళ్తాయి. అవి నిజమని భావించి ఎంతోమంది నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. ఈ అబద్దాల గురించి నిరంతరం స్పందించాలంటే చికాకు వేస్తోంది. అన్నిటికంటే ఇది ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. '34 ఏళ్ల కృతి తన కంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తోంది' ఈ హెడ్డింగ్ ఎంతో మంది ఉపయోగించారు. ఏ మాత్రం నిజానిజాలు తెలుసుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు రాసేశారు. ఇలా రాయడం ఈరోజుల్లో కామన్ అయిపోయింది. గతంలో సోషల్ మీడియా లేనప్పుడు వార్తపత్రికల్లో వచ్చింది చూసి ప్రజలు ఓ అభిప్రాయానికి వచ్చేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. నెగెటివ్ కామెంట్స్ పెట్టడం ట్రెండ్ అయిపోయింది. వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడం.. అవతలి వారిపై రూమర్స్ క్రియేట్ చేయడం ఒకటి కాదు' అంటూ కృతి అసహనం వ్యక్తం చేశారు.




# రిలీజ్‌కు రెడీ అవుతున్న సరిపోదా శనివారం

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నానినటిస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న విడుదల చేస్తున్నారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కాగా ట్రైలర్ టైంను గుర్తు చేస్తూ నాని హంగామా షురూ అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌లో నయా లుక్ ఒకటి షేర్ చేసింది. ఈ లుక్ చూసిన అభిమానులు ట్రైలర్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని తెగ ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఆఫీసులో నాని.. డ్యూటీ లో ప్రియాంకా మోహన్ చాట్‌లో ఉన్న స్టిల్స్ షేర్ చేశారని తెలిసిందే.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీ ఇతర భాషల్లో ఃూబీసాజీబ ఃూజీబిబీసటజా టైటిల్‌తో రిలీజ్ కానుంది.

# అవకాశాలు అంత సులువుగా రాలే: రష్మిక



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో అగ్ర కథానాయికగా చలామణి అవుతున్నది కన్నడ సోయగం రష్మిక మందన్న. తెలుగు, హిందీ భాషల్లో భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అయితే తాను ఈ స్థాయికి చేరుకోవడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని, కెరీర్ తొలినాళ్లలో అవకాశాలు అంత సులభంగా రాలేదని చెప్పింది రష్మిక. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాటి కష్టాల గురించి చెప్పుకొచ్చిందీ భామ. ఆమె మాట్లాడుతూ 'ఆడిషన్స్‌కు వెళ్లిన ప్రతీసారి తిరస్కారాలు ఎదురయ్యేవి. కొందరైతే నేను నటిగా సక్సెస్ కావడం చాలా కష్టమని మాట్లాడేవారు. అవకాశాలు రావనే దిగులుతో కన్నీళ్లతో ఇంటికి వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఓ సినిమా సెలెక్ట్ చేసిన తర్వాత మూడు నెలల పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆ తర్వాత ఈ ప్రాజెక్ట్‌ను క్యాన్సిల్ చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా.. ఎప్పుడూ సినీరంగం నుంచి తప్పుకోవాలనుకోలేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, నటిగా ప్రతీ సినిమాకు ప్రతిభను మెరుగుపరచుకుంటూ ఈ స్థాయికి వచ్చా' అని చెప్పింది. ఆమె మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'పుష్ప-2' తో పాటు మరో మూడు చిత్రాల్లో నటిస్తున్నది.

# థ్రిల్లింగ్ అడ్వెంచర్ తంగలాన్.. కొత్త ప్రపంచాన్ని చూస్తారు: విక్రమ్

"తంగలాన్' థ్రిల్లింగ్ అడ్వెంచరస్ మూవీ. కోలార్ గోల్డ్‌ఫీల్డ్స్ నేపథ్యంలో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఈ అడ్వెంచరస్ జర్నీని ఆస్వాదించండి' అన్నారు హీరో విక్రమ్. ఆయన తాజా పీరియాడిక్ చిత్రం 'తంగలాన్' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. పా.రంజిత్ దర్శకుడు. తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేస్తున్నది.సోమవారం విజయవాడలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ 'నా 'అపరిచితుడు' మూవీ దేశంలోనే అత్యధిక రోజులు విజయవాడలో ఆడింది. తెలుగు ప్రేక్షకులు నాపై ఎంతో అభిమానం కనబరుస్తారు. 'తంగలాన్' సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది' అన్నారు. ఈ సినిమాలో తాను పోషించిన ఆరతి పాత్ర కెరీర్‌లో బెస్ట్‌రోల్ అని కథానాయిక మాళవిక మోహనన్ తెలిపింది. సినిమాలో విక్రమ్ మేకోవర్, పాత్ర కోసం ఆయన పడిన కష్టం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుందని నిర్మాత ధనుంజయన్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: స్టూడియోగ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్, నిర్మాత: కేఈ జ్ఞానవేల్‌రాజా, దర్శకత్వం: పా.రంజిత్.



# ఓటిటిలోకి త్వరలోనే కల్కి 2898 ఏడీ'




ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త జోష్ నింపుతోంది. ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**